వైకల్య బాధితులకు ఉచిత వైద్య శిబిరం

● హాజరైన సీపీ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి ● 150 మందికి స్ర్కీనింగ్ పరీక్షలు


పేషంట్లతో మాట్లాడుతున్న సీపీ శ్రీనివాస్‌రెడ్డి

హైదరాబాద్ సిటీ, జూన్ 13(ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ సిటీపోలీస్, ఆకార్ ఆశా ఆస్పత్రి కూకట్‌పల్లి వారి సంయుక్త ఆధ్వర్యంలో.. హాకా భవన్‌లోని భరోసా సెంటర్‌లో శనివారం నిర్వహించిన శారీరక వైకల్యం ఉన్నవారికి ఉచిత పరీక్షలు, శస్త్రచికిత్స శిబిరాన్ని క్రైమ్స్ డీసీపీ శ్వేత, ఉమెన్ సేఫ్టీ డీసీపీ కవితతో కలిసి సిటీ పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివా‌స్‌రెడ్డి ప్రారంభించారు. పుట్టుకతోనే అంగవైకల్యం ఉన్నవారు, ప్రమాదాల బారినపడి వైకల్యం సంభవించిన వారు, అగ్నిప్రమాద బాధితులు, శరీరంపై కణతులు ఉన్నవారికి ఉచితంగా స్ర్కీనింగ్ పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా సర్జరీలు చేయడానికి ముందుకొచ్చిన డాక్టర్ బర్టెండ్ స్టైన్, డాక్టర్ షాలినిసంప్రీతి, డాక్టర్ తేజస్వీదాస్‌లను సీపీ అభినందించారు. ఈ వైద్య శిబిరానికి సుమారు 150 బాధితులు హాజరయ్యారు. వారందరికీ వైద్యులు స్ర్కీనింగ్ పరీక్షలతో పాటు.. రక్తనమూనాల సేకరణ, ఇతర అవసరమైన పరీక్షలను నిర్వహించారు. వారికి అవసరమైన శస్త్ర చికిత్సలతో పాటు.. వారు పూర్తిగా కోలుకునేంత వరకూ సహకారం అందిస్తామని వైద్యులు వెల్లడించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీపీ పేషంట్స్‌తో, వారి తల్లిదండ్రులు, సహాయకులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. శారీరక దివ్యాంగుల కోసం ఇలాంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన ఆకార్ ఆశా యాజమాన్యంతో పాటు, షీటీమ్స్, భరోసా సెంటర్ పోలీస్ సిబ్బందిని సీపీ అభినందించారు.

ఎంబీబీఎస్, బీడీఎస్ కౌన్సెలింగ్‌లో అక్రమాలపై విచారణ జరిపించాలి

● మంత్రి దామోదర రాజనరసింహకు ఆర్.కృష్ణయ్య బృందం వినతి


మంత్రి దామోదర రాజనర్సింహకు వినతి పత్రం అందజేస్తున్న ఆర్.కృష్ణయ్య బీసీ సంఘాల నేతలు

రాంనగర్, జూన్ 15 (ఆంధ్రజ్యోతి): ఎంబీబీఎస్, బీడీఎస్ కౌన్సెలింగ్‌లో ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్ల అమలులో జరిగిన అక్రమాలు, అవకతవకలపై విచారణ జరిపించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఎంపీ ఆర్ కృష్ణయ్య కోరారు. శనివారం వైద్య ఆరోగ్య శాఖమంత్రి దామోదర రాజనర్సింహను ఆయన చాంబర్‌లో ఆర్.కృష్ణయ్య బీసీ సంఘాల ప్రతినిధులతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ.. జీవో 550ని సక్రమంగా అమలు చేయకపోవడంతో 262మంది ఎస్సీ ఎస్టీ బీసీలకు ఎంబీబీఎస్ సీట్లు దక్కకుండా పోయాయని అన్నారు. కార్యక్రమంలో బీసీ సంఘాల ప్రతినిధులు గుజ్జ కృష్ణ, సి.రాజేందర్, నందగోపాల్, భూపేష్‌సాగర్, రాజ్‌కుమార్, రఘుపతి, పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ సిటిజన్స్‌కు.. సైబర్ సేఫ్టీ పాఠాలు

● రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఏర్పాటు

హైదరాబాద్ సిటీ, జూన్ 15 (ఆంధ్రజ్యోతి): రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ (ఆర్‌కేఎస్‌సీ), రాచకొండ పోలీసుల సంయుక్త ఆధ్వర్యంలో వయో వృద్ధులకు సైబర్ నేరాలపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. సైనిక్‌పురిలో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డిజిటల్ సేఫ్టీ నిపుణులతో పాటు సైబర్ క్రైం ఏసీపీ కరుణాకర్‌లు సైబర్ నేరాలు జరిగే తీరు, వాటి బారిన పడకుండా తప్పించుకోవడం, అవగాహన, సైబర్ సురక్ష, పాస్‌వర్డ్ ప్రొటెక్షన్, ఫిషింగ్ తదితర అంశాలపై వయోవృద్ధులకు శిక్షణ ఇచ్చారు. డిజిటల్ సేఫ్టీపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం పట్ల సీపీ తరుణ్ జోషి ఆర్‌కేఎస్‌సీ సభ్యులను అభినందించారు. విద్యార్థులు, యువత కోసం ఇలాంటి మరిన్ని అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్‌కేఎస్‌సీ జనరల్ సెక్రటరీ డాక్టర్ రఘువీర్, కోఆర్డినేటర్ సావిత్రితో పాటు పోలీసు అధికారులు, సీనియర్ సిటిజన్‌లు పాల్గొన్నారు.

దేశవ్యాప్తంగా రూ.1,750 కోట్లు కొల్లగొట్టారు

● సైబర్ నిపుణులు షంషీర్ ఖాన్

సైబర్ నేరగాళ్లు ఈ ఏడాదిలో దేశవ్యాప్తంగా రూ.1,750 కోట్లు కొల్లగొట్టారని, ఎఫ్ఎస్ సైబర్ సంస్థ ఫౌండర్ షంషీర్‌ఖాన్ తెలిపారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీలో భాగంగా సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో శనివారం సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇన్వెస్ట్‌మెంట్ నేరాలు, గేమింగ్ యాప్‌లు, లోన్‌యాప్స్, ఫిషింగ్, ఓటీపీ, లైంగిక వేధింపులు, కాల్ స్నూఫింగ్, బ్యాంకింగ్ నేరాలు, సోషల్ మీడియాలో వేధింపులు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ర్యాంసంవేర్ బారినపడితే సైబర్ నేరగాళ్లు అడిగినంత చెల్లించుకోవాల్సి వస్తోందని ఆయన తెలిపారు. ఆస్పత్రులు, ఐటీ సంస్థలు, స్టార్టప్‌లు, ఇతర వాణిజ్య సంస్థలకు తక్కువ ఖర్చులోనే సైబర్ సెక్యూరిటీని అందిస్తున్నామని తెలిపారు.

ఫోన్ చేసి బెదిరిస్తున్నారని ఫిర్యాదు

యూసుఫ్‌గూడ, జూన్ 15 (ఆంధ్రజ్యోతి): గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేసి బెదిరిస్తున్నారని ఓ మహిళ మధురానగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఎల్లారెడ్డిగూడలో నివాసం ఉండే కె.శైలజకు ఈ ఏడాది మే 27వ తేదీ, ఈ నెల 13వ తేదీ గుర్తుతెలియని వ్యక్తుల నుంచి బెదిరింపు కాల్స్ వచ్చాయి. అకారణంగా తనను బెదిరిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఆమె మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అజయ్ కుటుంబసభ్యులను పరామర్శించిన హరీష్‌రావు


అజయ్ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మాజీ మంత్రి హరీష్‌రావు, దేవీప్రసాద్ తదితరులు

ఖైరతాబాద్, జూన్ 15(ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ ఖైరతాబాద్ డివిజన్ మాజీ అధ్యక్షుడు గజ్జెల అజయ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను శనివారం మాజీ మంత్రి హరీష్‌రావు పరామర్శించారు. ఆయన మాజీ కార్పొరేషన్ల చైర్మన్‌లు ఎర్రోళ్ల శ్రీనివాస్, దేవిప్రసాద్, దేశపతి శ్రీనివాస్, ప్రసన్న రామ్మూర్తి, తదితరులతో కలిసి అజయ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బేవరేజెస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గజ్జెల నగేష్‌తో పాటు కుటుంబ సభ్యులతో ఆయన కాసేపు మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.


స్థానికులతో మాట్లాడుతున్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి విజయారెడ్డి

ప్రభుత్వ స్థలం ఆక్రమణకు యత్నం

● స్థానికులతో కలిసి అడ్డుకున్న విజయారెడ్డి

బంజారాహిల్స్, జూన్ 15(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ స్థలాన్ని ప్రైవేటు వ్యక్తులు ఆక్రమించేందుకు ప్రయత్నించగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, కార్పొరేటర్ పి.విజయారెడ్డి స్థానికులతో కలిసి అడ్డుకున్నారు. బంజారాహిల్స్ రోడ్డు నెంబరు 12 శ్రీరాంనగర్‌లో సుమారు 400 గజాల ప్రభుత్వ స్థలం ఉంది. చాలా కాలంగా ఈ స్థలంలో ప్రజా ప్రయోజనాల కార్యక్రమాలు నిర్వహించాలని స్థానికులు కోరుతున్నారు. శనివారం కొంత మంది ప్రైవేట్ వ్యక్తులు ఆక్రమించేందుకు ప్రయత్నించారు. నిర్మాణాలు చేసేందుకు సిద్ధం చేసుకోగా స్థానికులు అడ్డుకున్నారు. సమాచారం అందుకున్న పి.విజయారెడ్డి బస్తీకి చేరుకొని స్థానికులకు మద్దతుగా నిలిచారు. దీంతో ఆక్రమణ దారులు అక్కడి నుంచి పారిపోయారు.


బోరబండ వీకర్ సెక్షన్ కాలనీలోని నాట్కో ప్రభుత్వ పాఠశాలలో ప్రేయర్ చేస్తున్న విద్యార్థులు


స్కూల్‌లో అధ్వానంగా మారిన బాత్‌రూమ్‌లు


బోరబండ ప్రభుత్వ ఉర్దూ మీడియం హైస్కూల్

నూతన విద్యాసంవత్సరంలో పాత సమస్యలే

● మెరుగుపడని సౌకర్యాలు
● బాత్‌రూమ్‌ల సమస్య ● సిబ్బంది కొరత

యూసుఫ్‌గూడ, జూన్ 15(ఆంధ్రజ్యోతి): వేసవి సెలవుల అనంతరం 2024-2025 విద్యా సంవత్సరం ప్రారంభమైంది. ఈనెల 12వ తేదీ (బుధవారం) నుంచి మళ్లీ పాఠశాలలు విద్యార్థులు, అధ్యాపకులతో కళకళలాడాయి. కానీ, సమస్యలు మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టు వెక్కిరిస్తున్నాయి. కొత్త తరగతిలో అడుగు పెడుతున్నామని ఉత్సాహంగా బడికొచ్చిన పిల్లలకు ఎప్పటిలాగే పాత సమస్యలు స్వాగతం పలుకుతున్నాయి. ఏమాత్రం సౌకర్యాలు పెరగలేదు, చాలీ చాలని తరగతి గదులు, పాఠాలు చెప్పేందుకు అధ్యాపకుల కొరత, బాత్‌రూమ్‌లు అధ్వానంగా ఉన్నాయి. దుర్వాసన వస్తున్నాయి. భావితరాలను తీర్చిదిద్దే బడిలో కొత్త సంవత్సరం ప్రారంభం పరిస్థితి చూద్దాం.

● బోరబండ వీకర్‌సెక్షన్ కాలనీలోని నాట్కో ప్రభుత్వ పాఠశాల ఈ ప్రాంతంలోనే అతి పెద్ద పాఠశాల. ఇక్కడ ఒకటో తరగతి నుంచి 12వ తరగతి వరకు ఉంది. తరగతి గదులు సరిపోక పోవడంతో ప్రైమరీ 1 నుంచి 5వ తరగతి విద్యార్థులకు ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు, 6 నుంచి 10వ తరగతి వారికి మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు తరగతులు నిర్వహిస్తున్నారు. ప్రైమరీ విద్యార్థులు 5 వందల వరకు ఉంటే, హైస్కూల్ విద్యార్థులు 16వందికి పైగా ఉంటారు. ఇంటర్ విద్యార్థులు ఒక వంద మంది ఇలా మొత్తం రెండువేలకుపైగా విద్యార్థులు ఇక్కడ చదువుకుంటారు. అయితే ప్రైమరీలో సరిపోయినంత అధ్యాపక సిబ్బంది లేరు. ఇక హైస్కూల్ అయితే 75 మంది అవసరం ఉంటే కేవలం 45 మంది బోధన సిబ్బంది ఉన్నారు. అన్ని వీరే చూసుకోవాలి. ఇదే ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ ఉర్దూమీడియం హైస్కూల్‌లో కూడా 1 నుంచి పదవ తరగతి వరకు తరగతులు నిర్వహిస్తున్నారు. ఈ స్కూల్‌కు ఈసారి అదనంగా అధ్యాపకులను ఇచ్చారు. ఇక్కడ క్లర్క్, అటెండర్ లేరు. దీంతో అధ్యాపక సిబ్బంది ఏ చిన్న పని ఉన్నా తరగతులు వదిలేసి వెళ్లాల్సి వస్తోంది. ఈ స్కూల్ వద్ద కొందరు మద్యం, గంజాయి తాగి ఖాళీ సీసాలు, వ్యర్థాలు అక్కడే పడేసి వెళ్తున్నారు. ఇక్కడ సీసీ కెమెరాలు ఏర్పాటు, ప్రహరీ ఎత్తు పెంచాలని వారు కోరుతున్నారు.


శ్రీరామ్‌నగర్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల గ్రౌండ్‌ను తవ్వి ఉంచిన దృశ్యం

● శ్రీరామ్‌నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల మరీ విచిత్రంగా విద్యార్థులకు స్వాగతం పలికింది. పాఠశాలలో విద్యార్థులు ప్రేయర్ చేసేందుకు, ఆడుకునేందుకు కూడా సరిగ్గాలేదు. ఇక్కడ ఫ్లోరింగ్ మొత్తం తవ్వడంతో రాళ్లు తేలాయి. పాఠశాలలు ఖాళీగా ఉన్న సమయంలో పనులు చేయకుండా తీరా స్కూల్ తెరిచే రోజుకు తవ్వి వదిలేశారంటే ఎంతటి నిర్లక్ష్యవైఖరి వహించారో అర్థమవుతోంది.

కమ్మ సంఘంలో పలు తీర్మానాలకు ఆమోదం


కమ్మ సంఘం హాల్‌లో సమావేశమైన కమ్మవారి సంఘాల సమైఖ్య నిర్వాహకులు

అమీర్‌పేట, జూన్ 15(ఆంధ్రజ్యోతి): కమ్మవారి సేవా సంఘాల సమైఖ్య తెలంగాణ రాష్ట్ర కమిటీ సమావేశం గౌరవ అధ్యక్షులు సీపీ రావు, కమ్మవారి సేవా సంఘాల సమైఖ్య తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్యే అరికపూడి గాంధీ అధ్యక్షతన శనివారం అమీర్‌పేటలోని సంఘం సమాఖ్య కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ పలు తీర్మానాలు చేసి ఆమోదించారు. మొదట ఈనాడు గ్రూపు సంస్థల చైర్మన్ రామోజీరావు చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం ఏపీ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు తిరిగి ఎన్నికవ్వడాన్ని స్వాగతిస్తూ ఆయనకు రాష్ట్ర కమిటీ తరఫున అభినందనలు తెలియజేశారు. కమ్మవారి సేవా సంఘాల సమైఖ్య తెలంగాణ ఆధ్వర్యంలో వీలైనంత త్వరలో కో-ఆపరేటివ్ బ్యాంకును స్థాపించి కమ్మ సమాజిక వర్గానికి చెందిన వారికి అవసరమై రుణాలు, వారి పిల్లలకు అవసరమైన విద్యా రుణాలు మంజూరు చేసి సామాజిక వర్గ ప్రయోజనాలకు తోడ్పడాలని తీర్మానించారు. తెలంగాణ ప్రభుత్వం కమ్మ సంఘానికి కేటాయించిన 5 ఎకరాల స్థలానికి రేటు ఫైనల్ చేయడానికి ప్రభుత్వాన్ని సంప్రదించి కోర్టు కేసు ఉపసంహరించుకునేలా చేసి వీలైనంత త్వరలో స్థలంలో నిర్మానం చేపట్టాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి అడుసుమిల్లి వెంకటేశ్వర్ రావు, కోశాధికారి డాక్టర్ పుసుకొల్లు నాగభూషణంతో పాటు రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఫీజుల నియంత్రణ కమిటీని ఏర్పాటు చేయాలి


అభివాదం చేస్తున్న కార్పొరేట్ విద్యా నియంత్రణ జేఏసీ, ప్రైవేట్ లెక్చరర్స్ ఆర్గనైజేషన్స్ ఆఫ్ తెలంగాణ ప్రతినిధులు

పంజాగుట్ట, జూన్ 15(ఆంధ్రజ్యోతి): తెలంగాణలో ఫీజుల నియంత్రణ కమిటీని వెంటనే ఏర్పాటు చేసి కార్పొరేట్ విద్యా సంస్థల దోపిడీని అరికట్టాలని,పేద విద్యార్థులకి ప్రభుత్వమే ఫీజులు చెల్లించాలని కార్పొరేట్ విద్యా నియంత్రణ జేఏసీ, ప్రైవేట్ లెక్చరర్స్ ఆర్గనైజేషన్స్ ఆఫ్ తెలంగాణ(పీఎల్‌ఓటీ)ప్రతినిధులు డిమాండ్ చేశారు. ప్రైవేట్ విద్యా సంస్థల్లో పనిచేసే టీచింగ్ నాన్ టీచింగ్ సిబ్బందికి కనీస వేతనాలు, ఉద్యోగ భద్రతకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలని ఆయా సంఘాల నాయకులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆయా సంఘాల ఆధ్వర్యంలో జేఏసీ చైర్మన్ చెన్నోజు శ్రీనివాసులు, పీఎల్‌ఓటీ రాష్ట్ర అధ్యక్షుడు గంగుల నరసింహారెడ్డి అధ్యక్షతన శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎల్.కే.జీ నుంచి ఇంటర్మీడియట్ వరకు ఫీజుల నియంత్రణ, ఉద్యోగుల భద్రత, వేతనాలపై కమిటీ వేసి శ్రమదోపిడీని అరికట్టాలి అనే అంశంపై మాట్లాడారు. ఫీజుల నియంత్రణ కమిటీ వేసి దోపిడీని అరికట్టాలని, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందికి కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఆర్టీఈ యాక్ట్ ప్రకారం 25శాతం మంది ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఉచితంగా విద్యను అందించాలని అన్నారు. సమావేశంలో ఆయా సంఘాల నాయకులు వినోద్ కుమార్, యోగేష్ యాదవ్, వి.కామేశ్వర రావు, నీరుడు కృష్ణ, బచ్చు రామకృష్ణ, మహేందర్ రావు, గోపిచంద్ర, కృష్ణ నాయక్, పి.విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

క్రమశిక్షణతో కూడిన విద్య అవసరం


ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే దానం నాగేందర్

బంజారాహిల్స్, జూన్ 15(ఆంధ్రజ్యోతి): క్రమశిక్షణతో కూడిన విద్య ఉన్నత శిఖరాలకు చేర్చుతుందని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. బడిబాటలో భాగంగా ఫిలింనగర్ రౌండ్ టేబుల్ పాఠశాల విద్యార్థులకు శనివారం బ్యాగులు, పుస్తకాలు పంపిణీ చేశారు. సొంత నిధులతో బూట్లు తెప్పించి విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా దానం నాగేందర్ మాట్లాడుతూ తరగతిలో నేర్చుకునే అంశాలు భవిష్యత్తుకు ఎంతో దోహద పడుతాయన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలలో అన్ని అర్హతలు ఉన్న ఉపాధ్యాయులను మాత్రమే నియమిస్తుండడం వల్ల వారి ద్వారా విజ్ఞానం పొందే అవకాశం పిల్లలకు ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఫిలింనగర్ 18 బస్తీల సంక్షేమ సంఘం అధ్యక్షుడు మామిడి నర్సింగరావు, కాంగ్రెస్ నాయకులు ఆకుల రాజు, పద్మ, సునీత, సుగుణ తదితరులు పాల్గొన్నారు.

ముసుగు తొలగింది.. కేసు నమోదైంది

● ప్రభుత్వ స్థలంలో నూతన సూచిక బోర్డు ఏర్పాటు చేసిన అధికారులు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్


నూతనంగా ఏర్పాటు చేసిన ప్రభుత్వ సూచిక బోర్డు

బంజారాహిల్స్, జూన్ 15(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ సూచిక బోర్డుకు వేసిన ముసుగు తొలగింది. స్థలాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నించిన నిర్మాణ దారుడిపై క్రిమినల్ కేసు నమోదైంది. బంజారాహిల్స్ రోడ్డు నంబరు-5లో వార్డు నంబరు-11లో ఓ నిర్మాణ దారుడు బహుళ అంతస్థుల భవనాలు నిర్మించేందుకు సెల్లార్ పనులు మొదలు పెట్టాడు. స్థలం చుట్టూ రక్షణగా నీలిరంగు రేకులు ఏర్పాటు చేశాడు. ఇక్కడి వరకు అంతా బాగానే ఉంది. నిర్మాణం జరుగుతున్న వెనుక బాగాన ప్రభుత్వానికి చెందిన 600 గజాల ఖాళీ స్థలం ఉంది. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న సమయంలో నిర్మాణ దారుడు తన రేకులు ప్రభుత్వ స్థలం వైపు విస్తరించాడు. పది రోజుల క్రితం రెవెన్యూ సిబ్బంది తనిఖీలు చేపట్టగా ప్రభుత్వ స్థలం కనిపించలేదు. వెంటనే ఎక్స్‌కవేటర్‌తో రేకులు తీయించారు. స్థలంలో ప్రభుత్వ సూచిక బోర్డు ఏర్పాటు చేసి నిర్మాణ దారుడికి హెచ్చరికలు జారీ చేసి వెళ్లిపోయారు. అయినా నిర్మాణ దారుడికి స్థలం మోజు తీరక సూచిక బోర్డును వస్త్రంతో కప్పేసి పనులు చేపట్టాడు. ఈ విషయం 'ఆంధ్రజ్యోతి'లో 'సూచిక బోర్డు కప్పేసి... ప్రభుత్వ స్థలం ఆక్రమణ' అనే శీర్షికకు షేక్‌పేట తహసీల్దార్ అనితారెడ్డి స్పందించారు. సదరు ఆర్‌ఆర్ బిల్డర్స్ నిర్వాహకుడు మిదాత్ మిర్జాపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. పాత సూచిక బోర్డుకు ముసుగు తొలగించి కొత్త బోర్డును ఏర్పాటు చేశారు. ఫిర్యాదు స్వీకరించిన బంజారాహిల్స్ పోలీసులు మిదాత్ మిర్జాపై ఐపీసీ 447,427,420,468, 3 పీడీపీపీఏ సెక్షన్‌ల కింద కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బక్రీద్ ప్రార్థనలకు ఏర్పాట్ల పరిశీలన


ఎస్పీఆర్‌హిల్స్ గ్రౌండ్‌లో ఏర్పాట్లను పరిశీలిస్తున్న అజారుద్దీన్, సీఎన్ రెడ్డి

యూసుఫ్‌గూడ, జూన్ 15(ఆంధ్రజ్యోతి): బక్రీద్ పండుగ రోజు ముసింలు ఈద్గా ప్రార్థనలు జరుపుకునేందుకు ప్రభుత్వం రెహ్మత్‌నగర్ ఎస్పీఆర్ హిల్స్ గ్రౌండ్‌లో ఏర్పాట్లు చేస్తోంది. ఈ ఏర్పాట్లను శనివారం టీమ్ ఇండియా మాజీ కెప్టెన్ అజారుద్దీన్, స్థానిక కార్పొరేటర్ సీఎన్ రెడ్డి పర్యవేక్షించారు. సోమవారం ఉదయం 8 గంటలకు ప్రార్థనలు ప్రారంభం అవుతాయి కనుక పనులు వేగంగా చేయాలని, అదే విధంగా అన్ని ఏర్పాట్లు సక్రమంగా ఉండేలా చూడాలని నిర్వాహకులకు సూచించారు.


రోడ్డు భద్రతపై నిమ్స్ వైద్య విద్యార్థులకు శిక్షణ ఇస్తున్న ఏసీపీ రాజు

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

సనత్‌నగర్, జూన్ 15(ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదాల నివారణ అనేది ప్రతి ఒక్కరి బాధ్యత... అందుకు రహదారులపై విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని బేగంపేట ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్, బేగంపేట, ఏసీపీ జి.శంకర్ రాజు అన్నారు. శనివారం నిమ్స్ ఆస్పత్రిలో సిబ్బందికి రోడ్డు ప్రమాదాలు నివారణ అనే అంశంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే రూ. 500 జరిమానా, మూడు నెలల జైలు శిక్ష ఉంటుందన్నారు. ముఖ్యంగా రెడ్ సిగ్నల్ పడినప్పుడు వెళ్లకూడదని సూచించారు. వాహనం వెనుక కూర్చున్న వ్యక్తి కూడా హెల్మెట్ ధరించాలన్నారు. కార్యక్రమములో నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ బీరప్పతో పాటు సుమారు 300మంది వైద్య విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.



● జవహర్‌నగర్‌లో ప్రభుత్వ వైద్యశాల ప్రస్తుతం అద్దె భవనంలో నడుస్తోందని, యజమాని ఖాళీ చేయమనడంతో నూతన భవన నిర్మాణానికి 200 గజాల ప్రభుత్వ స్థలం కేటాయించాలని షేక్‌పేట తహసీల్దార్ అనితారెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న ఇందిరానగర్ బలహీన వర్గాల సంక్షేమ సమితి అధ్యక్షుడు మోహన్‌యాదవ్ - బంజారాహిల్స్, జూన్ 15(ఆంధ్రజ్యోతి)


అన్నమయ్య భావనవాహినిలో కళాకారుల నృత్యప్రదర్శన

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

మాదాపూర్, జూన్ 15(ఆంధ్రజ్యోతి): అన్నమాచార్య భావనా వాహిని అధ్యక్షులు పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ శోభరాజు ఆధ్వర్యంలో శనివారం మధ్యాహ్నం 12.30 నుంచి 2.30గంటల వరకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం 5గంటలు విష్ణు సహస్రనామం, లక్ష్మీ అష్టోత్తరం, అన్నమయ్య అష్టోత్తరం, అంశాలపై ప్రదర్శించిన నృత్యం ఆకట్టుకుంది.

● మాదాపూర్ శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా రెవడాన్స్ అకాడమీ గురువు ప్రోటీటీ ముఖర్జీ శిష్యబృందం ప్రదర్శించిన భరతనాట్యం ఆకట్టుకుంది.

ఉద్యోగం పేరుతో మోసం

యూసుఫ్‌గూడ, జూన్ 15 (ఆంధ్రజ్యోతి): ఉద్యోగాలు ఇప్పిస్తానని నగదు తీసుకుని ఇరువురు యువకులు తప్పించుకుని తిరుగుతున్నారు. మధురానగర్ పోలీసులు తెలిపిన వివరాల మేరకు... కర్ణాటకకు చెందిన వినోద్‌కుమార్, అతడి సోదరి ప్రియాంక తల్లిదండ్రులతో కలిసి నగరంలో నివాసం ఉంటున్నారు. ఉద్యోగ ప్రయత్నాల్లో ఉన్న వీరికి బి.నవీన్, కె.నరేష్ అనే వ్యక్తులు పరిచయమయ్యారు. ఉద్యోగాలు ఇప్పిస్తామని వినోద్‌కుమార్, ప్రియాంకను నమ్మించి వారి వద్ద రూ. 6.5 లక్షలు నగదు తీసుకుని వారికి నకిలీ ఆఫర్ లెటర్ ఇచ్చారు. ఆ లెటర్ తీసుకుని సంబంధిత ఆఫీసుకు వెళ్లగా అది నకిలీదని వారు తెలిపారు. నగదు తీసుకున్న వ్యక్తులు తప్పించుకు తిరుగుతున్నారు. బాధితులు మధురానగర్ పోలీసలను ఆశ్రయించారు.



20న కంటోన్మెంట్ ఎమ్మెల్యేగా శ్రీగణేష్ ప్రమాణ స్వీకారం

సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యేగా ఎన్.శ్రీగణేష్ ఈనెల 20న ఉదయం 11గంటలకు అసెంబ్లీలోని స్పీకర్ చాంబర్‌లో ప్రమాణ స్వీకారం చేయనున్నారు. శనివారం స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌ను శ్రీగణేష్ కలిసి ప్రమాణ స్వీకారం విషయమై చర్చించారు. - సికింద్రాబాద్, జూన్ 15(ఆంధ్రజ్యోతి)

వరదల సమయంలో జాగ్రత్తలపై ఉచిత శిక్షణ

హైదరాబాద్ సిటీ, జూన్ 15 (ఆంధ్రజ్యోతి): వరదలు, రెస్క్యూ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జీహెచ్ఎంసీ ఈవీడీఎం ఆధ్వర్యంలో ఎన్‌జీవో గ్రూపులకు ఒక రోజు ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు అధికారులు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. వరద, ముంపు ప్రాంతాల్లో విపత్తు సమయంలో నష్టాన్ని నివారించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై వాలంటీర్లకు ఫతుల్లాగూడ డీఆర్ఎఫ్ శిక్షణ కేంద్రంలో ఉదయం 9నుంచి సాయంత్రం 6గంటల వరకు ఉచితంగా శిక్షణ ఇవ్వడంతోపాటు క్యాంపస్‌లో మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఆసక్తికలిగిన వారు స్టేషన్ ఫైర్ ఆఫీసర్ కె.శ్యాంసుందర్‌రెడ్డి ఫోన్‌నం. 7981665687లో సంప్రదించాలన్నారు.

యువకుడి బ్రెయిన్ డెడ్

● అవయవాలు సేకరించిన జీవన్‌దాన్

సనత్‌నగర్, జూన్ 15 (ఆంధ్రజ్యోతి): బ్రెయిన్‌డెడ్ అయిన యువకుడి కుటుంబ సభ్యుల అనుమతితో జీవన్‌దాన్ సభ్యులు అవయవాలు సేకరించారు. పంజాగుట్ట ప్రాంతానికి చెందిన ముస్తిపల్లి శ్రీనివాస్(36)చిరు వ్యాపారి. ఇతడికి భార్య రేణుక, ఇద్దరు పిల్లలున్నారు. ఈనెల 9వ తేదీ బైక్‌పై వెళ్తున్న శ్రీనివాస్‌ను చాదర్‌ఘాట్ వద్ద గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టింది. వెంటనే అతడిని సోమాజిగూడ యశోద ఆస్పత్రికి తరలించారు. ఐదు రోజులు చికిత్స అందించినా స్పందించకపోవడంతో వైద్యులు బ్రెయిన్‌డెడ్‌గా నిర్ధారించారు. అవయవదానం గురించి శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించిన జీవన్‌దాన్ సభ్యులు అతడి నుంచి 2 కిడ్నీలు, లివర్, 2 కార్నియాలను సేకరించారు.

అక్రమంగా గ్యాస్ నింపుతున్న వ్యక్తి అరెస్టు

యూసుఫ్‌గూడ, జూన్ 15(ఆంధ్రజ్యోతి): అక్రమంగా గ్యాస్ నింపుతున్న వ్యక్తిని మధురానగర్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు... బోరబండకు చెందిన కొంతమంది రెహ్మత్‌నగర్ పరిసర ప్రాంతాల్లో నిబంధనలకు విరుద్ధంగా గ్యాస్ రీఫిల్లింగ్ చేస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. నిఘా ఉంచిన పోలీసులకు శుక్రవారం రాత్రి బోరబండలోని సుల్తాన్‌నగర్‌కు చెందిన షేక్‌గౌస్ రెహ్మత్‌నగర్‌లో పెద్ద సిలిండర్ నుంచి చిన్న సిలిండర్‌కు గ్యాస్ నింపుతూ కనిపించాడు. పోలీసులు విచారించగా తన వద్ద లైసెన్సు లేదని తెలిసింది. దీంతో అతనిడి అరెస్టు చేసి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పనిచేసే మహిళలకు అండగా 'డొమెస్టిక్'



సమావేశంలో పాల్గొన్న మహిళా కార్మికులు

సికింద్రాబాద్, జూన్ 15 (ఆంధ్రజ్యోతి): పనిచేసే మహిళలకు అండగా ఉండేందుకు ఆవిర్భవించిన డొమెస్టిక్ వర్కర్స్ యూనియన్‌లో మహిళా కార్మికులు సభ్యత్వం తీసుకోవాలని యాక్షన్ ఎయిడ్ టీమ్ ప్రతినిధి సుమతీదేవి సూచించారు. రసూల్‌పురాలో శనివారం జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ కంటోన్మెంట్‌లోని రసూల్‌పురా తదితర బస్తీల్లో మహిళా కూలీలు, కార్మికులు పెద్ద సంఖ్యలో ఉన్నారని తెలిపారు. వీరి భద్రత, సంక్షేమం కోసం తాము కృషి చేస్తున్నామని చెప్పారు. మహిళా కూలీలకు, కార్మికులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మద్దతు లభించాలంటే డొమెస్టిక్ వర్కర్స్ యూనియన్‌లో చేరాలని పిలుపునిచ్చారు. జ్యోతి, మమత, ప్రవీణ్, అనురాధ పాల్గొన్నారు.


విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేస్తున్న బీజేపీ నాయకులు

విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

బౌద్ధనగర్, జూన్ 15 (ఆంధ్రజ్యోతి): కేంద్రమంత్రి గంగాపురం కిషన్‌రెడ్డి జన్మదినం పురస్కరించుకుని శనివారం ఉదయం చిలకలగూడలో బీజేపీ నాయకులు పుస్తకాలను పంపిణీ చేశారు. రాష్ట్ర ఓబీసీ మోర్చా ఆకారం రమేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో సికింద్రాబాద్ మహంకాళి జిల్లా అధ్యక్షుడు శ్యాంసుందర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ముందుగా కట్టమైసమ్మ, పోచమ్మ ఆలయంలో 108 కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పేదవిద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్స్, స్వీట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీనాయకులు వెంకటేశ్‌గౌడ్, ఉపాధ్యక్షుడు రాచమల్ల కృష్ణమూర్తి, నాయకులు ప్రకాశ్‌గౌడ్, కన్నా భిరామ్, శోభారాణి, అనూష, సత్యనారాయణ పాల్గొన్నారు.



మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌ను శనివారం టీటీడీపీ రాష్ట్ర కార్యదర్శి జనగామ నర్సింగరావు మర్యాద పూర్వకంగా కలిశారు. కంటోన్మెంట్ నియోజకవర్గంలో సమస్యలను పరిష్కరించాలని కోరారు. కేంద్ర నిధులు వెచ్చించి అభివృద్ధి చేయాలని విన్నవించారు. రాజేష్, ఆనంద్, నరేష్, మనోజ్ పాల్గొన్నారు.
- తిరుమలగిరి జూన్ 15 (ఆంధ్రజ్యోతి)



కంటోన్మెంట్ ఎమ్మెల్యేగా గెలుపొందిన శ్రీగణేష్‌ను శనివారం అడ్డగుట్ట డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాంలీల, నాగభూషణం, అంజయ్యయాదవ్, లక్ష్మి, కొమురమ్మ చంద్రకళలు శనివారం ఆయన నివాసానికి వెళ్లి మర్యాపూర్వకంగా కలిసి సన్మానించి, అభినందించారు. **- అడ్డగుట్ట - ఆంధ్రజ్యోతి**


స్వాధీనం చేసుకున్న గంజాయిని చూపుతున్న పోలీసులు

రైలులో 29 కిలోల గంజాయి పట్టివేత

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, జూన్ 15 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో కోణార్క్ ఎక్స్‌ప్రెస్ రైలులో 29 కిలోల గంజాయి సరుకును ఆర్పీఎఫ్ సీఐ సరస్వత్, జీఆర్పీ సీఐ సాయి ఈశ్వర్‌గౌడ్ ఆధ్వర్యంలో పట్టుకున్నారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో ఆర్పీఎఫ్ సీఐ సరస్వత్ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ జీఆర్పీ కానిస్టేబుళ్లతోపాటు ఆర్పీఎఫ్ మహిళా కానిస్టేబుళ్లు రాధ, జ్యోతి, శ్రీలేఖ, నీలిమ్ మింజ్, ఎస్సై సుబ్బారావు కలిసి కోణార్క్ ఎక్స్‌ప్రెస్ రైలులో తనిఖీలు చేశారు. ఎస్2, ఎస్8లో బెర్తు కింద దాచిపెట్టిన మూడు బ్యాగుల్లో 7.25 లక్షల విలువ చేసే 29 కిలోల గంజాయి సరుకును పట్టుకున్నారు. గంజాయి సరుకును సరఫరా చేస్తున్న వ్యక్తిని అరెస్టు చేసి రిమాండుకు తరలించారు.

సెల్‌ఫోన్ దొంగను పట్టుకున్న శక్తిటీం


సెల్‌ఫోన్ దొంగను అరెస్టు చూపుతున్న సికింద్రాబాద్ ఆర్పీఎఫ్ పోలీసులు

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, జూన్ 15 (ఆంధ్రజ్యోతి): రైల్వే స్టేషన్‌లో నిద్రిస్తున్న ప్రయాణికుల నుంచి సెల్‌ఫోన్లను తస్కరిస్తున్న నిందితుడిని ఆర్పీఎఫ్ శక్తి టీం బృందం పట్టుకున్నారు. ఎస్సై నసీమా తెలిపిన వివరాల ప్రకారం.. ఆర్పీఎఫ్ శక్తి టీం మహిళా కానిస్టేబుళ్లు సికింద్రాబాద్ డివిజన్‌లో ఉన్న అన్ని రైల్వేస్టేషన్లలో 24 గంటలూ విధులు నిర్వహిస్తుంటారు. ఈ క్రమంలో శుక్రవారం మధ్యరాత్రి సమయంలో శక్తి టీం ఆర్పీఎఫ్ మహిళా కానిస్టేబుళ్లు తనిఖీలు చేసుకుటూ వస్తున్నారు. ఈలోగా సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో మధ్యరాత్రి ప్రయాణికులు నిద్రపోతున్న సమయంలో సెల్‌ఫోన్‌ను దొంగలిస్తుండగా దొంగను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. రాత్రి సమయంలో సెల్‌పోన్ చోరీ చేసే విధానాన్ని సీసీ ఫుటేజీలో పరిశీలించిన పోలీసులు, కాపుకాసి నిందితుడిని పట్టుకున్నారు. నిందితుడు ఇప్పటి వరకు 4 సార్లు సెల్‌ఫోన్‌లను ఎత్తుకెళ్లినట్లు, ప్రయాణికుల లగేజీలను తస్కరించేవాడని ఎస్సై తెలిపారు. నిందితుడిని అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఆర్టీసీ డ్రైవర్ నిర్లక్ష్యం.. విద్యార్థికి ప్రమాదం

బోయినపల్లి, జూన్ 15 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ బస్‌డ్రైవర్ నిర్లక్ష్యంతో ఓ విద్యార్థి బస్సు దిగుతుండగా ప్రమాదవశాత్తు కిందపడి తీవ్రగాయాలపాలై అపస్మారకస్థితిలో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. విద్యార్థి తండ్రి, బోయినపల్లి ఎస్ఐ శివశంకర్ తెలిపిన వివరాల ప్రకారం.. ఓల్డ్ బోయినపల్లి మల్లికార్జున కాలనీ శ్రీ బాలాజీ ఎన్‌క్లేవ్‌కు చెందిన విక్రాంత్‌రాజ్(18) ఓ ప్రైవేట్ కళాశాలలో బీకాం రెండో సంవత్సరం చదువుతున్నాడు. ప్రస్తుతం అతనికి సెమిస్టర్ పరీక్షలు నడుస్తుండడంతో రోజూ మేడ్చల్‌లోని పరీక్షా కేంద్రానికి ఆర్టీసీ బస్సులో వెళ్లి వస్తున్నాడు. శుక్రవారం పరీక్ష పూర్తయిన అనంతరం విక్రాంత్‌రాజ్ ఆర్టీసీ బస్సులో ఇంటికి వస్తున్నాడు. న్యూబోయినపల్లి ఎంఎంఆర్ గార్డెన్స్ బస్టాపు వద్ద విక్రాంత్‌రాజ్ దిగుతుండగా డ్రైవర్ బస్సును వేగంగా ముందుకు తీసుకెళ్లాడు. దీంతో అతను కిందపడిపోయాడు. గమనించిన స్థానికులు విక్రాంత్ రాజ్‌ను చికిత్స నిమిత్తం సుచిత్రలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి, పోలీసులకు కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. శనివారం విక్రాంత్‌రాజ్ తండ్రి ఫిర్యాదు చేశాడు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విక్రాంత్‌రాజ్ ఆరోగ్య పరిస్థితి విషమంగానే ఉందని, కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

సమస్యల శాశ్వత పరిష్కారానికి కృషి

బస్తీ పర్యటనలో ఎమ్మెల్యే శ్రీగణేష్


లాడ్జీ నిర్వాహకుడు కబ్జా చేసిన అక్రమ నిర్మాణాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్

రెజిమెంటల్‌బజార్, జూన్ 15 (ఆంధ్రజ్యోతి): దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలకు శాశ్వత పరిష్కారం కోసం కృషి చేస్తానని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ అన్నారు.సమస్యలను తెలుసుకుని పరిష్కరించడానికి శనివారం అధికారులతో కలిసి బస్తీ పర్యటన చేశారు. మోండా డివిజన్ రెజిమెంటల్‌బజార్‌లో ఇంటి నెం 9-3 లైన్‌లో ఏడాది క్రితం తవ్వి పునర్మించకుండా వదిలేసిన రోడ్డు, సలూజ నర్సింగ్ హోమ్ పక్క వీధిలో, పోచమ్మ గుడి వద్ద ఉన్న డ్రైనేజీ సమస్యను పరిశీలించి, వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఓ లాడ్జీ నిర్వహకుడు గతంలో ఉన్న చిన్న గల్లీని మూసివేసి అదనపు నిర్మాణం, ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుకు దిమ్మె నిర్మించిన విషయాన్ని కాంగ్రెస్ నాయకులు, బస్తీవాసులు ఎమ్మెల్యేకు వివరించారు. వెంటనే టౌన్‌ప్లానింగ్ అధికారులతో మాట్లాడి వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కోనేరు వీధిలో వంద సంవత్సరాలుగా దేవాదాయ స్థలంలో ఇళ్లు నిర్మించుకుని నివాసం ఉంటూ అద్దె చెల్లిస్తున్న 74 కుటుంబాలకు 50 అద్దె పెంచి చెల్లించమని దేవాదాయ శాఖ అధికారులు ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు. ముఖ్యమంత్రి, దేవాదాయ మంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. శివాజీనగర్‌లో ఉన్న, సుదర్శన భూవరాహస్వామి, పెరుమాళ్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

వాటర్‌వర్క్స్ మేనేజర్ లాడ్జీలు, హోటల్ యజమానుల వద్ద మామూళ్లు తీసుకుంటూ పట్టించుకోకపోవడం వల్ల డ్రైనేజీ సమస్యలు తలెత్తుతున్నాయని బీఆర్ఎస్ నాయకుడు ఎమ్మెల్యే ముందు సదరు అధికారిని నిలదీశాడు. అసంపూర్తిగా ఉన్న రోడ్డు నిర్మాణంలో వాటర్ వర్క్స్ వల్ల ఇంజనీరింగ్ శాఖ సమాధానం చెప్పుకోవలసి వస్తుందని వాటర్‌వర్క్స్ మేనేజర్‌ను, ఇంజనీరింగ్ ఏఈ ఎమ్మెల్యే సమక్షంలోనే వాగ్వాదించుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్‌నాయకులు బాబురావు, గౌరిశంకర్, నందికంటి రవి, బీఆర్ఎస్ నాయకులు నర్సింహముదిరాజ్, కసిరెడ్డి నరేందర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, జీహెచ్ఎంసీ, ఇంజనీరింగ్, వాటర్‌వర్క్స్ అధికారులు పాల్గొన్నారు.

20న ప్రమాణ స్వీకారం



సికింద్రాబాద్, జూన్ 15(ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యేగా ఎన్.శ్రీగణేష్ ఈనెల 20న ఉదయం 11గంటలకు అసెంబ్లీలోని స్పీకర్ చాంబర్‌లో ప్రమాణ స్వీకారం చేయనున్నారు. శనివారం స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌ను శ్రీగణేష్ కలిసి ప్రమాణ స్వీకారం విషయమై చర్చించారు.

ముత్యాలమ్మ ఆలయ దారి కోసం కృషి

బోయినపల్లి, జూన్ 15 (ఆంధ్రజ్యోతి): కంటోన్మెంట్ నియోజకవర్గం పరిధిలో ప్రసిద్ధి చెందిన మిలటరీ డైరీ ఫాంలోని ముత్యాలమ్మ ఆలయానికి దారి ఏర్పాటుతోపాటు సీసీ రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తానని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ అన్నారు. కంటోన్మెంట్ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు బద్దాం బల్వంత్‌రెడ్డి, రవి ఆధ్వర్యంలో ముత్యాలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే శ్రీగణేష్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేకపూజలు చేసి మొక్కును తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ దారి విషయంలో సమస్యలను ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఆయన ఆలయ అభివృద్ధితోపాటు ఆలయానికి దారి ఏర్పాటుచేసి, సీసీరోడ్డు నిర్మించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బొల్లు కిషన్, సదా, సుధ , యోగిత రెడ్డి, పద్మ, శారద, అజంత, శైలజ, రాధిక, రష్మిత తదితరులు పాల్గొన్నారు.

వైకల్య బాధితులకు ఉచిత వైద్య శిబిరం

- హాజరైన సీపీ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి
- 150 మంది పేషెంట్లకు స్ర్కీనింగ్ పరీక్షలు


వైద్య శిబిరంలో మాట్లాడుతున్న సీపీ శ్రీనివాస్‌రెడ్డి

హైదరాబాద్ సిటీ, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ సిటీపోలీస్, ఆకార్ ఆశా ఆస్పత్రి కూకట్‌పల్లి వారి సంయుక్త ఆధ్వర్యంలో.. హాకా భవన్‌లోని భరోసా సెంటర్‌లో శనివారం నిర్వహించిన శారీరక వైకల్యం ఉన్నవారికి ఉచిత పరీక్షలు, శస్త్రచికిత్స శిబిరాన్ని క్రైమ్స్ డీసీపీ శ్వేత, ఉమెన్ సేఫ్టీ డీసీపీ కవితతో కలిసి సిటీ పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. పుట్టుకతోనే అంగవైకల్యం ఉన్నవారు, ప్రమాదాల బారినపడి వైకల్యం సంభవించిన వారు, అగ్నిప్రమాద బాధితులు, శరీరంపై కణతులు ఉన్నవారికి ఉచితంగా స్ర్కీనింగ్ పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా సర్జరీలు చేయడానికి ముందుకొచ్చిన డాక్టర్ బర్టెండ్ స్టైన్, డాక్టర్ షాలినిసంప్రీతి, డాక్టర్ తేజస్వీదాస్‌లను సీపీ అభినందించారు. ఈ వైద్య శిబిరానికి సుమారు 150 బాధితులు హాజరయ్యారు. వారందరికీ వైద్యులు స్ర్కీనింగ్ పరీక్షలతో పాటు.. రక్తనమూనాల సేకరణ, ఇతర అవసరమైన పరీక్షలను నిర్వహించారు. వారికి అవసరమైన శస్త్ర చికిత్సలతో పాటు.. వారు పూర్తిగా కోలుకునేంత వరకూ సహకారం అందిస్తామని వైద్యులు వెల్లడించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీపీ పేషంట్స్‌తో, వారి తల్లిదండ్రులు, సహాయకులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. శారీరక దివ్యాంగుల కోసం ఇలాంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన ఆకార్ ఆశా యాజమాన్యంతో పాటు, షీటీమ్స్, భరోసా సెంటర్ పోలీస్ సిబ్బందిని సీపీ అభినందించారు.

'ఎంబీబీఎస్, బీడీఎస్ కౌన్సెలింగ్‌లో అక్రమాలపై విచారణ జరిపించాలి'

రాంనగర్, జూన్ 15 (ఆంధ్రజ్యోతి): ఎంబీబీఎస్, బీడీఎస్ కౌన్సెలింగ్‌లో ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్ల అమలులో జరిగిన అక్రమాలు అవకతవకలపై విచారణ జరిపించాలని జీవో నంబర్ 550ని సక్రమంగా అమలు చేయాలని సీట్ల కౌన్సెలింగ్‌పై ఉన్నతస్థాయి సమావేశం ఏర్పాటు చేయాలని కోరుతూ వైద్య ఆరోగ్య శాఖమంత్రి దామోదర రాజనర్సింహకు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఎంపీ ఆర్ కృష్ణయ్య బీసీ సంఘాల ప్రతినిధులతో కలిసి వినతి పత్రం అందజేశారు, ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ జీవో 550ని సక్రమంగా అమలు చేయకపోవడంతో 262 మంది ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఎంబీబీఎస్ సీట్లు దక్కకుండా పోయాయన్నారు. కార్యక్రమంలో బీసీ సంఘాల ప్రతినిధులు గుజ్జ కృష్ణ, సి.రాజేందర్, నందగోపాల్, భూపేష్‌సాగర్, రాజ్‌కుమార్, రఘుపతి, పర్వతాలు పాల్గొన్నారు.

ఏఎస్ఐ కుటుంబానికి భద్రత చెక్కు అందజేసిన సీపీ


రోడ్డు ప్రమాదంలో మరణించిన ఏఎస్ఐ జంగయ్య కుటుంబ సభ్యులకు చెక్కు అందజేస్తున్న సీపీ తరుణ్ జోషి

హైదరాబాద్ సిటీ, జూన్ 15 (ఆంధ్రజ్యోతి): రాచకొండ కమిషనరేట్ పరిధిలోని యాచారం పోలీస్‌స్టేషన్‌లో పనిచేస్తూ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన ఏఎస్ఐ జంగయ్య కుటుంబ సభ్యులకు సీపీ చెక్కును అందించారు. నేరేడ్‌మెట్ కమిషనర్ కార్యాలయంలో శనివారం జంగయ్య కుమారులు ప్రవీణ్‌కుమార్, సందీప్ కుమార్‌లకు కమిషనర్ తరుణ్ జోషి రూ.7,93,858 భద్రత చెక్కును అందజేశారు. అంతేకాకుండా జంగయ్య కుటుంబ సభ్యులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు భద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభ వెలికితీయాలి


ప్రశంసా పత్రాన్ని అందుకొంటున్న రిటైర్డ్ ఆర్మీ అధికారి జనార్దన్

పద్మారావునగర్, జూన్, 15, (ఆంధ్రజ్యోతి): విద్యార్థులలో నిగూఢంగా దాగిఉన్న ప్రతిభను వెలికితీయాలని ఇంపాక్ట్ ట్రైనర్ బెల్లి జెనార్దన్ పేర్కొన్నారు. ఇంపాక్ట్ ఇంటర్‌నేషనల్ క్లబ్ వ్యవస్థాపకులు గంపా నాగేశ్వరరావు పర్యవేక్షణలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ ఆదినారాయణరెడ్డి ఆధ్వర్యంలో సికిందరాబాద్‌లోని మినర్వా గ్రాండ్ హోటల్లో ట్రైన్ ది ట్రైనర్ వర్క్‌శాప్ 154 బ్యాచ్ 30 రోజుల ఆన్‌లైన్ సేషన్, 2 రోజుల ఆఫ్‌లైన్ సేషన్‌లను నిర్వహించారు. ఈ సందర్భంగా జనార్దన్ మాట్లాడుతూ...ఈ శిక్షణ ద్వారా ఎన్నో విషయాలను నేర్చుకున్నానని, తాను తెలుసుకొన్న విషయాలను ప్రభుత్వ పాఠశాలలో, కళాశాలలో చదివే విద్యార్థుల బోధిస్తానని, వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దటానికి కృషి చేస్తానని అన్నారు. ఈ వర్క్‌శాప్‌లో ఉత్తమ ప్రతిభ కనబరచిన ప్రముఖ సినీనిర్మాత, రిటైర్డ్ ఆర్మీ అధికారి బెల్లి జనార్దన్ యాదవ్ సినీనటులు, ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు కేవీ.ప్రదీప్, ఇంపాక్ట్ జాతీయ అధ్యక్షులు శ్రీనివాస్ సోను, ఉపాధ్యక్షులు డాక్టర్ ఆది చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకొన్నారు. ఈ విజయానికి సహకారం అందించి, ప్రోత్సహించిన ఇంపాక్ట్ ఫౌండేషన్ ఆదిగురు టీమ్ డైరెక్టర్ ఇంటూరి భాస్కరరావు, ఇన్‌చార్జిలు తలారి చక్రవర్తి, తూళ్లూరి రవీంద్ర బాబు, కోఆర్డినేటర్స్ నారగోని శ్రీనివాస్, పాలకుర్తి విజయలక్ష్మికి ధన్యవాదాలు తెలియజేశారు.

ఫీజుల నియంత్రణ కమిటీని ఏర్పాటు చేయాలి

కార్పొరేట్ విద్యా నియంత్రణ జేఏసీ, పీఎల్ఓటీ


అభివాదం చేస్తున్న కార్పొరేట్ విద్యా నియంత్రణ జేఏసీ, ప్రైవేట్ లెక్చరర్స్ ఆర్గనైజేషన్స్ ఆఫ్ తెలంగాణ ప్రతినిధులు

పంజాగుట్ట, జూన్ 15(ఆంధ్రజ్యోతి): తెలంగాణలో ఫీజుల నియంత్రణ కమిటీని వెంటనే ఏర్పాటు చేసి కార్పొరేట్ విద్యా సంస్థల దోపిడీని అరికట్టాలని,పేద విద్యార్థులకి ప్రభుత్వమే ఫీజులు చెల్లించాలని కార్పొరేట్ విద్యా నియంత్రణ జేఏసీ, ప్రైవేట్ లెక్చరర్స్ ఆర్గనైజేషన్స్ ఆఫ్ తెలంగాణ(పీఎల్ఓటీ)ప్రతినిధులు డిమాండ్ చేశారు. ప్రైవేట్ విద్యాసంస్థల్లో పనిచేసే టీచింగ్ నాన్ టీచింగ్ సిబ్బందికి కనీస వేతనాలు, ఉద్యోగ భద్రతకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలని ఆయా సంఘాల నాయకులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆయా సంఘాల ఆధ్వర్యంలో జేఏసీ చైర్మన్ చెన్నోజు శ్రీనివాసులు, పీఎల్ఓటీ రాష్ట్ర అధ్యక్షుడు గంగుల నరసింహారెడ్డి అధ్యక్షతన శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎల్.కే.జీ నుంచి ఇంటర్మీడియట్ వరకు ఫీజుల నియంత్రణ, ఉద్యోగుల భద్రత, వేతనాలపై కమిటీ వేసి శ్రమదోపిడీని అరికట్టాలి అనే అంశంపై మాట్లాడారు. ఫీజుల నియంత్రణ కమిటీ వేసి దోపిడీని అరికట్టాలని, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందికి కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఆర్టీఈ యాక్ట్ ప్రకారం 25శాతం మంది ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఉచితంగా విద్యను అందించాలని అన్నారు. సమావేశంలో ఆయా సంఘాల నాయకులు వినోద్ కుమార్, యోగేష్ యాదవ్, వి.కామేశ్వరరావు, నీరుడు కృష్ణ, బచ్చు రామకృష్ణ, మహేందర్ రావు, గోపిచంద్ర, కృష్ణ నాయక్, పి.విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

కమ్మ సంఘంలో పలు తీర్మానాలకు ఆమోదం


సమావేశమైన కమ్మ సంఘాల సమైఖ్య నిర్వాహకులు

అమీర్‌పేట, జూన్ 15(ఆంధ్రజ్యోతి): కమ్మవారి సేవా సంఘాల సమఖ్య తెలంగాణ రాష్ట్ర కమిటీ సమావేశం గౌరవ అధ్యక్షులు సీవీ రావు, కమ్మవారి సేవా సంఘాల సమైఖ్య తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్యే అరికపూడి గాంధీ అధ్యక్షతన శనివారం అమీర్‌పేటలోని సంఘం సమాఖ్య కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ పలు తీర్మానాలు చేసి ఆమోదించారు. మొదట ఈనాడు గ్రూపు సంస్థల చైర్మన్ రామోజీరావుకు నివాళులు అర్పించారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు తిరిగి ఎన్నికవ్వడాన్ని స్వాగతిస్తూ ఆయనకు రాష్ట్ర కమిటీ తరఫున అభినందనలు తెలియజేశారు. కమ్మ సేవా సంఘాల సమైఖ్య తెలంగాణ ఆధ్వర్యంలో వీలైనంత త్వరలో కో-ఆపరేటివ్ బ్యాంకును స్థాపించి కమ్మ సామాజిక వర్గానికి అవసరమై రుణాలు, వారి పిల్లలకు అవసరమైన విద్యా రుణాలు మంజూరు చేసి వర్గ ప్రయోజనాలకు తోడ్పడాలని తీర్మానించారు. తెలంగాణ ప్రభుత్వం కమ్మ సంఘానికి కేటాయించిన 5 ఎకరాల స్థలానికి రేటు ఫైనల్ చేయడానికి ప్రభుత్వాన్ని సంప్రదించి కోర్టు కేసు ఉపసంహరించుకునేలా చేసి విలైనంత త్వరలో స్థలంలో నిర్మాణం చేపట్టాలని తీర్మానించారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి అడుసుమిల్లి వెంకటేశ్వర్ రావు, కోశాధికారి డాక్టర్ పునుకొల్లు నాగభూషణంతో పాటు రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ

పద్మారావునగర్,జూన్,15,(ఆంధ్రజ్యోతి): బన్సీలాల్‌పేట్ డివిజన్ పరిధిలోని మేకలమండి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులకు గాంధీనగర్‌లోని శ్రీసత్యసాయి సేవా సమితి, శ్రీ సత్యసాయి ధృతి ట్రస్ట్,రియా టక్కర్ సంయుక్తంగా నోటు పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి, ట్రస్టసభ్యులు లక్ష్మీనారాయణ, మధుసూదన్, రామకృష్ణ, శివరామ కృష్ణ, శ్యామల, సాయికృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వైభవంగా శివపార్వుతుల కల్యాణం


వార్షికోత్సవంలో స్వామివారికి పూజలు

మారేడుపల్లి, జూన్ 15 (ఆంధ్రజ్యోతి): కంటోన్మెంట్ పికెట్‌లో ప్రసిద్ధి గాంచిన శ్రీ పంచభూత భూమేశ్వరస్వామి శివ పంచాయతన శివాలయ ద్వితీయ వార్షిక మహోత్సవంలో శనివారం శివపార్వుతుల కల్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. అంతకుముందు కంటోన్మెంట్ బోర్డు సీఈఓ మధుకర్ నాయక్ భూమేశ్వర స్వామి మహాలింగాన్ని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమాలకు భక్తులు శివ పార్వుతుల కల్యాణ మహోత్సవాన్ని తిలకించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ చేశామని నిర్వాహకులు జెట్టి ఉమేశ్వర రావు తెలిపారు.

వరదల సమయంలో జాగ్రత్తలపై ఉచిత శిక్షణ

హైదరాబాద్ సిటీ, జూన్ 15 (ఆంధ్రజ్యోతి) : వరదలు, రెస్క్యూ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జీహెచ్ఎంసీ ఈవీడీఎం ఆధ్వర్యంలో ఎన్‌జీవో గ్రూపులకు ఒక రోజు ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు అధికారులు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. వరద, ముంపు ప్రాంతాల్లో విపత్తు సమయంలో నష్టాన్ని నివారించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై వాలంటీర్లకు ఫతుల్లాగూడ డీఆర్ఎఫ్ శిక్షణ కేంద్రంలో ఉదయం 9 నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఉచితంగా శిక్షణ ఇవ్వడంతోపాటు క్యాంపస్‌లో మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఆసక్తికల్గిన వారు స్టేషన్ ఫైర్ ఆఫీసర్ కె.శ్యాంసుందర్‌రెడ్డి ఫోన్ నం.7981665687లో సంప్రదించాలని పేర్కొన్నారు.


సైబర్ సేఫ్టీ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్‌లు

సీనియర్ సిటిజన్స్‌కు.. సైబర్ సేఫ్టీ పాఠాలు

- రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఏర్పాటు

హైదరాబాద్ సిటీ, జూన్ 15 (ఆంధ్రజ్యోతి): రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ (ఆర్‌కేఎస్‌సీ), రాచకొండ పోలీసుల సంయుక్త ఆధ్వర్యంలో వయో వృద్ధులకు సైబర్ నేరాలపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. సైనిక్‌పురిలో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డిజిటల్ సేఫ్టీ నిపుణులతో పాటు సైబర్ క్రైం ఏసీపీ కరుణాకర్‌లు సైబర్ నేరాలు జరిగే తీరు, వాటి బారిన పడకుండా తప్పించుకోవడం, అవగాహన, సైబర్ సురక్ష, పాస్‌వర్డ్ ప్రొటెక్షన్, ఫిషింగ్ తదితర అంశాలపై వయోవృద్ధులకు శిక్షణ ఇచ్చారు. డిజిటల్ సేఫ్టీపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం పట్ల సీపీ తరుణ్ జోషి ఆర్‌కేఎస్‌సీ సభ్యులను అభినందించారు. విద్యార్థులు, యువత కోసం ఇలాంటి మరిన్ని అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్‌కేఎస్‌సీ జనరల్ సెక్రటరీ డాక్టర్ రఘువీర్, కోఆర్డినేటర్ సావిత్రి, పోలీసు అధికారులు, సీనియర్ సిటిజన్‌లు పాల్గొన్నారు.

దేశవ్యాప్తంగా రూ.1,750 కోట్లు కొల్లగొట్టారు

సైబర్ నేరగాళ్లు ఈ ఏడాదిలో దేశవ్యాప్తంగా రూ.1,750 కోట్లు కొల్లగొట్టారని, ఎఫ్ఎస్ సైబర్ సంస్థ ఫౌండర్ షంషీర్‌ఖాన్ తెలిపారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీలో భాగంగా సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో శనివారం సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇన్వెస్ట్‌మెంట్ నేరాలు, గేమింగ్ యాప్‌లు, లోన్‌యాప్స్, ఫిషింగ్, ఓటీపీ, లైంగిక వేధింపులు, కాల్ స్పూఫింగ్, బ్యాంకింగ్ నేరాలు, సోషల్ మీడియాలో వేధింపులు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ర్యాంసంవేర్ బారినపడితే సైబర్ నేరగాళ్లు అడిగినంత చెల్లించుకోవాల్సి వస్తోందని ఆయన తెలిపారు. ఆస్పత్రులు, ఐటీ సంస్థలు, స్టార్టప్‌లు, ఇతర వాణిజ్య సంస్థలకు తక్కువ ఖర్చులోనే సైబర్ సెక్యూరిటీని అందిస్తున్నామని తెలిపారు.

లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో భారతీయ రైల్వే

హైదరాబాద్, జూన్ 15(ఆంధ్రజ్యోతి): భారతీయ రైల్వే ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాల్లో అత్యధికంగా ప్రజలు పాల్గొన్న ప్రతిష్ఠాత్మక సంఘటనను లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో నమోదు చేసింది. భారతీయ రైల్వే మంత్రిత్వ శాఖ 26 ఫిబ్రవరి 2024న నిర్వహించిన 2140 కార్యక్రమాల్లో 40,19,516 మంది హాజరయ్యారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ద్వారా రైల్వే బ్రిడ్జిల కింద రోడ్డు ఓవర్/రోడ్డు ప్రారంభోత్సవాలు, రైల్వే స్టేషన్ల శంకుస్థాపన కోసం ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో పాల్గొనేందుకు అత్యధిక సంఖ్యలో ప్రజలను సమీకరించడం విశేషంగా పరిగణించి లిమ్కా బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో నమోదు చేసినట్టు రైల్వే అధికారులు తెలిపారు.

లాలాగూడలో బాలుడి అదృశ్యం


షేక్‌మహ్మద్

అడ్డగుట్ట, జూన్ 15 (ఆంధ్రజ్యోతి): మదర్సాకు వెళ్లడం ఇష్టం లేదని ఓ బాలుడి ఇంటి నుంచి పారిపోయాడు. లాలాగూడ ఎస్సై అమర్‌సింగ్ తెలిపిన వివరాల ప్రకారం.. నార్త్‌లాలాగూడ లిల్లి మోడల్ ప్రాంతానికి చెందిన షేక్‌మహ్మద్(14) బాలుడి తల్లి పదేళ్ల క్రితం మరణించింది. దీంతో బాలుడు తన బంధువుల ఇంట్లో ఉంటున్నాడు. ఈ క్రమంలో బాలుడిని బంధువులు శేషాపహాడ్‌లోని మదర్సా స్కూల్‌లో చేర్పించారు. మదర్సాలో చేరడం ఇష్టం లేదని బంధువులకు చెప్పాడు. ఈ వయస్సులో పని చేయవద్దని స్కూల్‌కు వెళితే బాగుంటుందని మందలించారు. దీంతో బాలుడు ఈనెల 13న ఇంట్లో ఎవరికీ చెప్పకుండా బయటికి వెళ్లిపోయాడు. బాలుడు బంధువులు స్నేహితుల ఇళ్లలో వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో శనివారం లాలాగూడ పోలీసులకు ఫిర్యాదుచేశారు. ఈ కేసును పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.